రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ **వార్త**
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ప్రకాశం
జిల్లా వార్తలు

ఆదివారం | 3-5-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 662 పేజీలు: 2 వెల : రూ.2

# శ్రీలక్ష్మీ నరసింహా స్వామి.. నమోనమః

* భక్తులతో పోటెత్తిన మాలకొండ
* వైభవంగా మాల్యాద్రి లక్ష్మీ నరసింహా స్వామి జయంతోత్సవం
* కిక్కిరిసిన క్యూలు
* రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులు
* భక్తుల కోసం చలవ పందిళ్లు ఏర్పాటు
* భారీగా పోలీసు బందోబస్తు

**వలేటివారిపాలెం, మే 2 (జాతీయ వార్త):** మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి జయంతోత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి. రాష్ట్రంనలుమూలల నుంచి వేలాదిమంది భక్తుల తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో మాలకొండ భక్తులతో పోటెత్తింది. దాతల సాయంతో ఎక్కడికక్కడే భక్తులకు తాగనీరు, మజ్జిగ, శీతలపానీయాలు, అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు. భక్తులు విశ్రాంతి తీసుకొనేందుకు తాటాకు చలువ పందిళ్లు, షామియానాలు ఏర్పాటు చేశారు. ఉచిత దర్శనానికి 4గంటలు, ప్రత్యేక దర్శనానికి 3 గంటలు సమయం పట్టింది. గోవిందనామస్మరణతో మాలకొండ మారుమోగింది. భక్తులు గొడుగుబండ కింద పొంగళ్లు పెట్టుకొని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. జయంతోత్సవాలు సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల ఎమ్మెల్యేవ ఎద్దులూరి మాలకొండయ్య, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు నరసింహారెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ.. స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో వారికి అధికారుల ఘనంగా స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రధాన ఉపఅర్చకులు గౌరీశంకర్ అష్టోత్తర ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శాలువా పూలమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు, ఆయన సతీమణి సౌజన్యతో కలిసి దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కందుకూరు డీఎస్పీ బాలసుబ్రమణ్యం సుమారు 130 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆలయానికి ఎలక్ట్రికల్ ఆటోను బహూకరించారు. ఆ ఆటోను స్వయంగా నడిపి ప్రారంభించారు. ముందుగా జనార్దన్ తమ కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించున్నారు. ఆయన మాట్లాడుతూ అదనపు ఎలక్ట్రికల్ ఆటో లేక దివ్యాంగులు, వృద్ధులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఎలక్ట్రికల్ ఆటో అందజేసినట్లు తెలిపారు.



















## కందుకూరు మున్సిపాలిటీలో 120 కోట్లతో అభివృద్ధి పనులు

* రాబోయే మూడేళ్లలో మరింత అభివృద్ధి చేస్తా
* ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు, మే 2 (జాతీయ వార్త):** కందుకూరు పట్టణంలో 1.91 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శనివారం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. అజ్మల్ హుస్సేన్ హాస్పిటల్ వద్ద శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ 22 నెలల కాలంలో, మున్సిపాలిటీ పరిధిలో 120 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం, నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సహకారంతో పనులు జరుగుతున్నాయన్నారు. రాబోయే మూడేళ్లలో ఊహించలేని రీతిలో అభివృద్ధి పనులు జరుగుతాయని, వేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీలలో ఒకటిగా కందుకూరును తీర్చిదిద్దనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంలో డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, ప్రధాన రోడ్ల విస్తరణ పనుల్లో ఎక్కడా రాజీ పడడం లేదని, ట్రాఫిక్ సమస్య నుంచి ప్రజలకు విముక్తి కలిగించడానికి ప్రత్యేకంగా దృష్టిపెట్టి పనులు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యాపారులు, పట్టణ ప్రజలు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. అనూష, డిఈ గణపతి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షుడు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, అన్న క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, పార్టీనేతలు కూనం నరేంద్ర, వడ్డెళ్ళ రవిచంద్ర, మురారిశెట్టి సుధీర్, కోట నరసింహం, కొత్త వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, కంకణాల వెంకటేశ్వర్లు, తాతా లక్ష్మీనారాయణ, గుర్రం అల్లూరయ్య, ఇమ్మడిశెట్టి సుబ్బారాయుడు, పబ్బిశెట్టి రాజా, ఇస్కాల మధు, గొల్ల శ్రీను, అనుమాలశెట్టి శ్రీకాంత్, ఇస్కాల మురళి, మురారిశెట్టి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, అశ్విని, కాంట్రాక్టర్ గొంది నరసింగరావు, కాకుమాని మాల్యాద్రి, తెల్లప్రోలు రామకృష్ణ, దండే శ్రీను, పలు వార్డుల అధ్యక్షులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

ప్రకాశం








# డ్రగ్స్, గంజాయి రవాణా, విక్రయిస్తే..
# కఠిన చర్యలు



**✻ నేర రహిత సర్కిల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలి ✻ నేరగాళ్లపై మరింత నిఘా ✻ ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ✻ బాలిరెడ్డి నగర్, పోతుల చెంచయ్య కాలనీలలో కార్డన్ సెర్చ్**

**సింగరాయకొండ, మే2 (జాతీయ వార్త):** డ్రగ్స్, గంజాయి ఇతర నేర రహిత పోలీస్ సబ్ డివిజన్ కార్యాచరణ లో భాగంగా సింగరాయకొండ పరిధిలో బాలిరెడ్డి నగర్, పోతుల చెంచయ్య కాలనీలలో పోలీస్‌లు శనివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సబ్ డివిజన్ నుండి ఆరు బృందాలకు చెందిన 70 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది జల్లెడ పట్టారు. ఇంటింటికీ వెళ్లి వివరాలు నమోదుతో పాటు వాహనాలు తనిఖీ చేశారు. అనంతరం ఆయా ప్రాంతాల్లోని యువత, గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్య రహిత సమాజంలో యువత భాగస్వాములు కావాలన్నారు. గంజాయి సరఫరా, అమ్మకాలు నేరమన్నారు. రోడ్డు భద్రత పాటించాలని, ద్విచక్రవాహనచోదకులు హెల్మెట్ ధరించాలని సూచించారు. అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సీఐ శ్రీహరి, టంగుటూరు, జరుగుమల్లి ఎస్సైలు నాగమల్లేశ్వర రావు, మహేంద్ర, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## ఇళ్ల జాబితా గణన పరిశీలన

**ఉలవపాడు, మే2 (జాతీయ వార్త):** గ్రామాల్లో ఇండ్ల జాబితా గణనను ఛార్జ్ ఆఫీసర్ ఏవి రవి శంకర్ శనివారం పరిశీలించారు. ఎన్యూమరేటర్‌లు ఏ విధంగా సెన్సస్ నెంబర్‌లు ఇస్తున్నారు, లేఅవుట్ మ్యాప్ తయారీ తదితర అంశాలపై పరిశీలించి సూచనలు చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్‌లు పవన్, కుమార్, కార్తీక్, పేరయ్య, ఎన్యూమరేటర్‌లు బద్రి, అంజనీ, వెంకట లక్ష్మి, ఏఎస్ఓ పుష్పలత పాల్గొన్నారు.



# టెన్త్ టాపర్లకు అభినందన

**ఉలవపాడు, మే 2 (జాతీయ వార్త):** ఉలవపాడు మండలం భీమవరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో, భీమవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి చదివి మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ డి. విజయకుమార్ అధ్యక్షతన గ్రామ పెద్దల సమక్షంలో అభినందించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ కృషి పట్టుదలతో సాధించిన విజయాలను భవిష్యత్ లోను కొనసాగించాలని, లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అలాగే ప్రయివేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ స్కూల్ నుండి ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. హెచ్ఎం మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూల్‌లోనే చేర్పించాలని, సరైన విధానం లో శిక్షణ నిచ్చి, విద్యతో పాటు క్రమ శిక్షణ నేర్పించి ఉత్తమ విద్యతో పాటు ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతామన్నారు. అనంతరం 569 మార్కులు సాధించిన దేవండ్ల అనురాధను శాలువాతో కప్పి 3000 పారితోషికాన్ని గ్రామపెద్దలు గణపతి రాజు వెంకట చలపతి రావు అభినందించారు. అలాగే ద్వితీయ స్థానం సాధించిన కొలకలపూడి హర్షవర్ధన్ రెడ్డిని కాకర్లపూడి వెంకట్రామరాజు శాలువ కప్పి 2000 నగదు అందించి సత్కరించారు. తృతీయ స్థానం సాధించిన విద్యార్థి గోళ్ళ హేమంత్ కుమార్‌ను గ్రామ పార్టీ అధ్యక్షులు జాజుల రవి శాలువ కప్పి 1000 నగదుతో సత్కరించారు. భీమవరం హైస్కూల్‌లో తొలిసారి కృష్ణాపురం కాలనీకి చెందిన విద్యార్థిని పొట్లూరి చెంచులక్ష్మి ఉత్తీర్ణత సాధించినందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు 1000 రూపాయలు ప్రోత్సాహక నగదును అందించి శాలువ కప్పి సత్కరించారు. దీంతో పాటుగా స్థానిక ఎరువుల డీలరు కొత్త శ్రీనివాసులు రెడ్డి.. ఈ నలుగురు విద్యార్థులకు 2000 రూపాయలు నగదు ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాలవెల్లి అమర్నాథ్ రెడ్డి , మల్లవరపు కోటిరెడ్డి , గ్రామ పంచాయతీ సెక్రటరీలు పోలయ్య, ప్రవీణ్ , స్వర్ణ గ్రామం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పూడుకుపోయిన కాలువ

**ఉలవపాడు, మే2 (జాతీయ వార్త):** మండల కేంద్రమైన ఉలవపాడులోని కృష్ణా నగర్ మూడవ లైన్ బజార్లో పంచాయితీలో కాలువలు పూడుకుపోయాయి. స్థానికులు కాలువల్లో చెత్తను పడేయడంతో పూడుకుపోయింది. మురుగు కాలువ నుంచి కంపు కొడుతుండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అటువైపుగా వెళుతున్న వారు ముక్కుమూసుకుని వెళుతున్నారు. స్థానికులు పలుమార్లు కార్మిక సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదు. ఇకనైనా పంచాయతీ అధికారులు స్పందించి మురుగు కాలువలో పూడికలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## వేసవి విజ్ఞాన తరగతులు ప్రారంభం




**ఉలవపాడు, మే2 (జాతీయ వార్త):** ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. వారితో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసే క్రమంలో లెమన్ స్పూన్ ఆటను ఆడించారు. దేవరపల్లి వెంకట కృష్ణారెడ్డి వారసులు కోటిరెడ్డి సుచరితా రెడ్డి.. శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రతి రోజూ స్నాక్స్ ఇస్తున్నారు. అలాగే వివిధ రకాల క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందిస్తున్నారు. ఈ శిక్షణ తరగతులకు సహకారం అందిస్తున్న సుచరితా రెడ్డికి గ్రంథాలయాధికారి డి.కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథాలయాభివృద్ధికి దాతలు సహకారం అభినందనీయమన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546